నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

బుధవారం, 29 నవంబర్, 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023
VIKARABAD
పేజీలు PAGES : 12

- రైతుబంధు ఖతం కావాలా ? కాంగ్రెస్ ఖతం కావాలా ?
- కాంగ్రెస్‌కు ఓటేస్తే 3 గంటల కరెంటుతో ముప్పతిప్పలే..
- రేవంత్ కొడంగల్‌కా నై.. కామారెడ్డికా నై.. రెండోసారీ పరాభవం తప్పదు..
- నరేందర్‌రెడ్డి గెలిస్తే.. కొండగల్‌కు ప్రమోషన్..
- లీడర్లను కొనొచ్చు.. కొడంగల్ బిడ్డల ఆత్మగౌరవాన్ని కొనలేవు..
- మద్దూర్ ఎన్నికల ప్రచారంలో మంత్రి హరీశ్‌రావు



మద్దూర్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్‌రెడ్డి



మద్దూర్ రోడ్ షోకు హాజరైన అశేష జనవాహిని

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కష్టాలు గ్యారెంటీ

'సంక్షేమ పథకాలు కావాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలి.. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతం.. మూడు గంటల కరెంట్‌తో రైతులు ముప్పు తిప్పలు పడాల్సి వస్తది..' అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూర్ మండలంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డితోపాటు మంత్రి హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి గుడి కట్టలేదు.. బడి కట్టలేదు.. ఎలా గెలుస్తారని ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 3, 4 గంటల కరెంటు మాత్రమే సరఫరా అవుతున్నదన్నారు. 10 హెచ్‌పీ మోటరు కొనాలంటే రూ.లక్షపైగా పెట్టుబడి కావాలని, చిన్న, సన్నకారు రైతులు ఏవిధంగా భరిస్తారని ప్రశ్నించారు. కొడంగల్‌ను అభివృద్ధి చేసిన నరేందర్‌రెడ్డి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే కొండగల్‌కు ప్రమోషన్ వస్తుందని, మద్దూర్‌ను మున్సిపాలిటీగా చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా దౌల్తాబాద్ మండల ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు, నియోజకవర్గంలో డివిజన్ కేంద్రం ఏర్పాటు అవుతుందన్నారు. లీడర్లను కొనొచ్చుగాని కొడంగల్ బిడ్డల ఆత్మగౌరవాన్ని కొనలేవని రైవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. రైతుబంధు ఖతం కావాలా ? కాంగ్రెస్ ఖతం కావాలా ? ఆలోచించాలని ప్రజలకు సూచించారు. రేవంత్ కొడంగల్‌కా నై.. కామారెడ్డికా నై.. రెండో సారి కూడా పరాభవం తప్పదు.. ఇదే రేవంత్ పరిస్థితి అని పేర్కొన్నారు.

– కొడంగల్, నవంబర్ 28



తాండూరు బైక్ ర్యాలీలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి

ఉమ్మడి జిల్లాలో ప్రచారం హోరెత్తింది. ఏ పల్లె చూసినా గులాబీ మయంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు మేళతాళాలు, డప్పుచప్పుళ్లతో అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు హారతులిచ్చి గెలుపు ఖాయమంటూ ఆశీర్వదించారు. ప్రచారానికి చివరి రోజు కావడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు, బీఆర్ఎస్ శ్రేణులుభారీ ర్యాలీలు నిర్వహించారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దని సూచించారు. భారీ బైక్ ర్యాలీలు, రోడ్ షోలతో ప్రచారాన్ని హోరెత్తించగా, జనం నీరాజనం పలికారు. అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేయాలని, మళ్లీ ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజల సేవకులుగా ఉంటామని హామీనిచ్చారు.

లోపలి పేజీల్లో..

– వికారాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)

పరిగి ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డి



# గుర్తును కారును గుర్తుంచుకో..